# మార్గం చూపిన పుస్తకం



# తావో మార్గం

madhu ronda

1
మార్గం లో

చెప్పబడిన మార్గం శాశ్వత మార్గం కాదు.
పిలువబడిన పేరు శాశ్వతమైన పేరు కాదు.
భూ,స్వర్గ పుట్టుక ఘడియలు పేరు లేనివి
అనేక పదార్థాల జనని పేరు గలది.
ఎప్పటికీ కోరిక లేకపోవటం ఆశ్చర్యం పుట్టించే రహస్యాన్ని చూపిస్తుంది
ఎప్పుడూ కోరుకోవటం అభివ్యక్తీకరణను చూపిస్తుంది.
చీకటిలో చీకటి
రహస్యాలకు కిటికి.
2
ముఖ్యాధార ఆహారము

భువిపై వికారం వలన అందం అందంలా చూపిస్తుంది
చెడు వలన మంచి మంచిలా కనిపిస్తుంది
కనుక కలిగి ఉండటం ఉండక పోవటం కలిసి ఉంటాయి.
కష్టం,తేలిక ఒకదానినొకటి అభినందించుకుంటాయి
పొడవు,పొట్టి పరస్పరం వ్యతిరేకించుకుంటాయి
ఎత్తు,పల్లాలు ఒకదానిమీద ఒకటి నిలిచి ఉంటాయి
గొంతు,స్వరం ఒకదానినొకటి శ్రావ్య పరచుకుంటాయి
ముందు,వెనుక ఒకదానినొకటి అనుసరిస్తాయి

3
నిశ్శబ్దంలో
ప్రావిణ్యతను పొగడక పోవటం గొడవలకు హేతువవుతుంది
సంపదను పోగుజేసుకోకపోవటం దొంగతనాన్ని నివారిస్తుంది.
అవసరమైన వస్తువులను కలిగిఉండకపోవటం మనసులో అయోమయం పుట్టిస్తుంది

అందువలన హృదయాన్ని తెరచి ఉదరాన్ని నింపుకొనెదరు,లక్ష్యాల పై పట్టు సడలించి
కండరాలను బిగించెదరు విజ్ఞులయిన పాలకులు.
మనుషులకు జ్ఞానం,ఇష్టం తగ్గితే
తెలివిగల వారు జోక్యం చేసుకొనరు.
కొరతతో ఏమీ లేకపోతే అంతా సవ్యంగా ఉంటుంది.

4
మూలము లేని

మార్గం ఒక ఖాళీ సీసా,ఉపయోగించబడి
ఎప్పుడూ నిండిపోదు.
ఓహ్!లోతు తెలియని అనేక వస్తువుల మొదలు అది!
పదునైన అంచును మొరటు జేసి
చిక్కు ముడి విప్పి
కాంతిని తక్కువ జేసి
మట్టితో కలిసి.
ఓహ్!లోతుల్లో దాగి ఎప్పటికీ ఉండిపోయి
అది ఎప్పటి నుంచి వస్తుందో
తెలియదు కానీ దైవానికే పెదనాన్న అది.

5
ఉపయోగపడే ఖాళీ

స్వర్గం నేల నిష్పాక్షికం అవి
అనేక వస్తువులను గడ్డి బొమ్మలుగా చూస్తాయి.
విజ్ఞులు నిష్పాక్షికం,
మనుషులను గడ్డి బొమ్మలుగా చూసెదరు,
స్వర్గం,నేల మధ్య స్థలం కొలిమితిత్తి లాంటిది.
దాని రూపం మారుతుంది,ఆకారం కాదు.
అది ఎక్కువ కదలి ఎక్కువ సడలుతుంది.
ఎక్కువ పదాలు తక్కువ లెక్క చూపిస్తుంది.
మధ్య స్థలానికి కట్టుబడి ఉండు.

41

దారిలో,దారి బయట

విజ్ఞుడైన విద్యార్ధి సన్మార్గం  విని
శ్రద్ధగా శ్రమిస్తాడు.
మధ్యస్త విద్యార్ధి సన్మార్గం  విని
ఇప్పుడు ఆలోచన చేస్తాడు,తరువాత కూడా.
తెలివిలేని విద్యార్ధి సన్మార్గం  విని
పెద్దగా పరిహసిస్తాడు.
ఒకవేళ నవ్వులు లేకపోతే, అది సన్మార్గం
కాక మానదు.
కనుక ఇలా చెప్ప బడింది:
కాంతివంత దారి మసక మసకగా కనిపించును
ముందడుగు వేనుకడుగులా కనిపించును
తేలికైన దారి కష్టంలా కనిపించును
అత్యంత గొప్పదైన ధర్మం శూన్యంగా కనిపించును
అతి స్వచ్ఛమైనది మురికిదిగా కనిపించును
ఒక ధర్మ సంపద సరిపోనిదిగా కనిపించును
ధర్మం యొక్క బలం వీగిపోయినట్లు కనిపించును
నిజమైన ధర్మం వట్టిదిగా కనిపించును
పరిపూర్ణ చతురాకారం కోణాలు లేనిదిగా కనిపించును
గొప్ప నైపుణ్యత ఆలస్యంగా పండి పోవును
పైనున్న స్వరాలు వినికిడికి కష్టమగును
గొప్పదైన రూపానికి ఆకారము లేదు
సన్మార్గం  పేరు లేక దాగి ఉండి పోవును.
అది ఒక్కటే పోషించి ప్రతిదానిని
తెస్తుంది, నిండుదనానికి.

42

దారిలో పిల్లలు

సన్మార్గం తో ఒకటి పుట్టింది
ఒకటితో రెండు
రెంటితో మూడు
మూడిటితో అనేక పుట్టాయి
అనేక పదార్ధాలు చీకటి స్త్రీత్వాన్ని
మోస్తాయి, కాంతివంత పురుషత్వాన్ని
హత్తుకుంటాయి.
అవి ఈ శక్తులను కలిపి సమతాళాన్ని
సాధిస్తాయి.
పురుషులు “అనాధత్వం”
“వైధవ్యం”,”నిరుపయోగం”
 వంటివి అసహ్యించుకుంటారు.
కానీ రాజులు,యజమానులు ఇలా వర్ణించుకుంటారు.
ఎందుకంటే, ఒకరు ఓడిపోయి
గెలుచుకుంటారు.
ఇంకొకరు గెలుచుకొని ఓడిపోతారు.
ఇతరులు భోధించినదే నేనూ భోధిస్తాను
అది: “ఒక ఉగ్రుడైన మనిషి వేగంగానే చనిపోవును!”
ఇది నా భోధనాసారాంశము.

43

నీరూ, రాయీ

ప్రపంచంలో అతి మెత్తని పదార్ధం
అత్యంత గట్టి పదార్ధాన్ని
అధిగమిస్తుంది.
పదార్ధం లేనిది స్థానం
లేని దానిలోకి ప్రవేశించగలదు.
కాబట్టి నేను కార్య-లేమి విలువను
తెలుసుకోగలను.
మాటలు లేకుండా భోధించటం,పనులు
లేకుండా చేయటం
చాలా కొద్ది మందికి అర్ధమవుతుంది.

55
రహస్య చిహ్నము

ధర్మంతో నిండిన వాడు ఒక
పసికందు లాంటి వాడు.
సర్పాలు,కందిరీగలు కుట్టవు
అడవిలో మృగాలు దెబ్బతీయవు
పక్షులు దాడి చేయవు.
అతని ఎముకలు మెత్తనివి,అతని
కండలు బలహీనము కానీ
అతని పట్టు గట్టిది.
అతను స్త్రీపురుషుల కలయికను
అనుభవించలేదు కానీ సంపూర్ణుడు అతను.
అతని మగతనం గట్టిది.
అతను రోజంతా గట్టి గొంతుతో
అరిచినా కూడా మాట బొంగురు పోదు.
ఇదే పరిపూర్ణ ఏకస్వరము.
ఏకస్వరాన్ని తెలుసుకోవటం స్థిమితం.
స్తిమితాన్ని తెలుసుకోవటం ఆత్మ జ్ఞానం.
తొందర పడటం విజ్ఞత కాదు.
ఊపిరిని నియంత్రించటం ప్రయసను
తెచ్చిపెడుతుంది.
ఒకవేళ చాలా ఎక్కువ శక్తిని ఉపయోగిస్తే,
అలసటకు దారి తీస్తుంది.
ఇది సన్మార్గం  కాదు.ఏదైతే మార్గానికి
ఎదురు వస్తుందో అది ఎక్కువ కాలం ఉండదు.

56
బలానికి రహస్యాలు

తెలిసిన వారు మాటలాడరు.
మాటలాడువారికి తెలియదు.
నీవు మౌనంగా ఉండు.
ఇంద్రియాలపై దృష్టి పెట్టి చూసుకో.
నీ చురుకుదనం పరిమితము చేసుకో.
నీ సమస్యలను సరళముగా చేసుకో.
నీ దగ్గర కాంతిని దాచుకో.
ఒక్కటై ఉండు,మట్టి భూమితో.
ఇదే ప్రధానమైన కలయిక.
ఎవరైతే ఈ స్థితిని సాధిస్తారో
మిత్రులను ,శత్రువులను
శుభాన్ని,ప్రమాదాన్ని,
మర్యాదను,తలవంపుని,
పట్టించుకోరు.
కనుక ఇదే మనిషికి అత్యంత
ఉన్నతమైన స్థానం.
57
సరళంగా

దేశాన్ని న్యాయంగా పాలించు.
ఆశ్చర్యకర ఎత్తులతో యుద్ధం చేయి.
శ్రమ పడకుండా విశ్వానికి అధిపతి అవ్వు
ఇలా ఉంటుంది అని నాకు ఎలా తెలుసు?
దీని వల్లే!
ఎక్కువ చట్టాలు,నియమాలు పాటిస్తే,
ప్రజలు ఇంకా ఎక్కువ బీద వారు అగుదురు.
మనుషుల ఆయుధాలు ఎక్కువ పదును పెడితే
భూమిపై ఇంకా ఎక్కువ ప్రమాదం పొంచి ఉండు.
మనుషులు ఎక్కువ తెలివిగా,సుక్ష్మ బుద్ధితో ఉంటే
ఇంకా ఎక్కువ ఆశ్చర్యకర విషయాలు
ఇంకా ఎక్కువ నియమాలు,నిబంధనలు
ఇంకా ఎక్కువ దొంగలు,దోపిడి దారులు

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Tao+Margam+Margam+Chupina+Pustakam**

* * *